రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తాం : కలెక్టర్

కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న సిక్తాపట్నాయక్

కమలాపూర్, ఏప్రిల్ 13 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం మండలంలోని అంబాల, గూడూరు, కమలాపూర్‌లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ రోజు నుంచి కేంద్రాల్లో కాంటాలు ప్రారంభమయ్యాయని, సీజన్ ముగిసే వరకూ ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. ఆమె వెంట అడిషనల్ కలెక్టర్ వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ మాధవి, డీటీ కృష్ణ, సీఈవో చోటేమియా ఉన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

హనుమకొండ : అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారం నుంచి 20 తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయన్నారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 8712699304, 8712699305 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, సహాయ అధికారి జయపాల్‌రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల అగ్నిమాపక కేంద్రాల ఫైర్ ఆఫీసర్లు రవీందర్, నాగరాజు పాల్గొన్నారు.

'టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్' పుస్తకావిష్కరణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

నయీంనగర్, ఏప్రిల్ 13 : నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాల ఫార్మసీలో పని చేస్తున్న డాక్టర్లు బీఎస్ శరవణభవ, వెంకటేశ్వర్లు రచించిన 'టెక్ట్స్ బుక్ ఆన్ క్లినికల్ రీసెర్చ్' అనే పుస్తకాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజీషియన్ శివసుబ్రహ్మణ్యం, భద్రకాళీ దేవస్థాన ప్రధాన అర్చకుడు శేషు, శ్రీదేవి, మమతా, మానస సౌమ్య, సమ్మయ్య, నరసింహ, దేవేందర్, వాహినీదేవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Housing Finance Limited, Warangal Branch. I issue the following notice to general public. My client intends to grant loan to ROUTHU PRASANNA KUMAR, S/o PRABHAKAR, Resident of at Kareemabad, Warangal city & District, he has agreed to purchase below mentioned Schedule Property from NAREDLA POORNA CHANDER through Sale Agreement, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims charges, Mortgages, Sale Agreements, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 7 (Seven) days from the date of this notice. Otherwise, later objections will not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

RCC Residential House with open place property bearing GWMC H.No. 16-1-559/3, to an extent of 94.50 Sq.Yrds or 79.01 Sq.Mtrs, Ground Floor Plinth area 447.00 Sq.Fts, Situated at SRR Thota, Kareemabad, Warangal City & District, and SRO Warangal Fort boundaries as follows: BOUNDARIES EAST: CC Road, WEST : H.No. 16-1-558/5, NORTH : H.No. 16-1-559/4 of B.Santhoshi, SOUTH : CCRoad.
Date: 13-04-2024
Sd/- **AERRAM NITHESH KUMAR** B.Sc, LL.B
Advocate, H.No. 16-8-302, Abbanikunta, Warangal -506013. Mob: 9032519080

మాదిగలకు కాంగ్రెస్ ద్రోహం

- పిచ్చికుక్క కంటే హీనం కడియం శ్రీహరి
- కాంగ్రెస్ కూలిపోతుందని చెప్పి అదే పార్టీలో చేరాడు
- ఆయనది నీచ రాజకీయం
- మాదిగలను కాదని రేవంత్‌రెడ్డి ఎన్నేళ్లు పాలిస్తాడో చూస్తాం..
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఫైర్

సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 13 : రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి మాదిగలను కాదని మాల ఉపకులాలకు టికెట్లు ఇస్తున్నాడని, మాదిగలను కాదని ఎన్నేళ్లు పాలన చేస్తాడో చూస్తామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హెచ్చరించారు. హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి రెడ్ల పాలన కొనసాగిస్తున్నాడని, నల్లగొండ సీట్లన్నీ వారికే ఇచ్చాడని, 50 శాతం ఉన్న బీసీలు అవసరం లేదా.. మంత్రులుగా రెడ్లు.. చివరికి ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణలో కూడా రెడ్డి అధికారిని నియమించారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ అధికారులు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఆనాడు పార్టీ మారితే రాళ్లతో కొట్టి చంపండని చెప్పిన రేవంత్ కడియం శ్రీహరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పాడని విమర్శించారు. కడియం శ్రీహరి విలువలు లేని స్వార్థపూరిత రాజకీయాలు చేస్తున్నాడని, తనకు తాను భజన చేసుకుంటున్నాడని, వరంగల్ ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. విలువలు ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, హుజూరాబాద్ నుంచి ఈటల రాజేందర్ రాజీనామా చేసి పార్టీలు మారారని గుర్తుచేశారు. పిచ్చి కుక్క కంటే హీనం కడియం శ్రీహరి అని, కాంగ్రెస్ కూలిపోతుందని చెప్పి అదే పార్టీలో చేరాడని, మూడు కండువాలు మార్చుకుని నీచమైన రాజకీయాలు చేస్తున్నాడని, నీతిమంతుడైతే ఇందిరకు టికెట్ ఇప్పించకుండా, కాంగ్రెస్‌లో సభ్యత్వమే లేని నీ బిడ్డకు టికెట్ ఎలా ఇప్పించుకున్నావని ప్రశ్నించారు. పక్కోడు ఎదుగుతుంటే ఓర్వలేవని నీచమైన చరిత్ర నీది అని మండిపడ్డారు. కుటుంబ రాజకీయాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ పెద్దపల్లి, నాగర్ కర్నూల్, వరంగల్ టికెట్లు మాదిగలకు ఇవ్వకుండా ద్రోహం చేసిందన్నారు. సమావేశంలో రాష్ట్ర నాయకుడు మంద కుమార్, వేల్పుల సూరన్న, జిల్లా అధ్యక్షుడు గద్దల సుకుమార్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి సురేంద్ర, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్, ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏక్ శంకర్, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కట్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య


రవి(ఫైల్)

నల్లబెల్లి, ఏప్రిల్ 13: ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన రంగాపూర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన భూమా రవి(43) మద్యానికి బానిసై తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది శనివారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

హసన్‌పర్తి, ఏప్రిల్ 13: చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి చెందినట్లు సీఐ సురేశ్ తెలిపారు. సీతంపేటకు చెందిన బండారి కనుకమ్మ(62) ఆరు నెలల నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నది. మందులు వాడినా నయం కాకపోవడంతో ఈ నెల 10న ఇంట్లో క్రిమిసంహారక మందు తాగింది. వెంటనే కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నెక్కొండలో యువకుడు..

నెక్కొండ : క్రిమిసంహారక మందు తాగి చికిత్స పొందుతూ గొల్లపల్లికి చెందిన నాగపురి రవికిరణ్ మృతి చెందినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. రవికిరణ్ ఓ అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లి విషయంలో గొడవ జరిగింది. మనస్తాపం చెందిన అతడు శుక్రవారం సాయంత్రం క్రిమిసంహారక మందు తాగాడు. తల్లిదండ్రులు ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. రవికిరణ్ తండ్రి శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం పట్టివేత

దామెర, ఏప్రిల్ 13 : మండలంలోని ముస్త్యాలపల్లిలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.9,880 విలువైన మద్యం సీజ్ చేసినట్లు ఎస్సై కొంక అశోక్ శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన గొడిశాల రామకృష్ణ మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు దాడి చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బైక్‌ల చోరీలకు పాల్పడిన బాలుడి అరెస్టు

సుబేదారి/పోచమ్మమైదాన్, ఏప్రిల్ 13 : బైక్‌లు చోరీకి పాల్పడిన మైనర్‌ను వరంగల్ సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం మట్టెవాడలోని సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ వివరాలు వెల్లడించారు. హనుమకొండకు చెందిన బాలుడు వ్యసనాలకు బానిసై డబ్బుల కోసం మట్టెవాడ, మామూనూరు పోలీసు స్టేషన్ల పరిధిలో తాళం వేసిన నాలుగు బైక్‌లను చోరీ చేశాడు. మట్టెవాడ పోలీసులు పోతననగర్‌లో వాహనాల తనిఖీల్లో బాలుడిని అదుపులోకి తీసుకొని, బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ద్విచక్రవాహనాల సైలెన్సర్లు మారిస్తే చర్యలు

సుబేదారి, ఏప్రిల్ 13 : ద్విచక్రవాహనాలకు కంపెనీలు అమర్చిన సైలెన్సర్లు మారిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని వరంగల్ ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం నగరంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అమర్చిన 25 బైక్‌ల సైలెన్సర్లు తొలగించి, జరిమానా విధించారు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు షుకూర్, శ్రీధర్, నాగబాబు, ఎస్సైలు యుగేంధర్, ఉమాకాంత్, సూర్యనారాయణ, ఆర్ఎస్సైలు పూర్ణచందర్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, భానుప్రకాశ్, నాగరాజు, రమేశ్, మనోజ్, వేణు పాల్గొన్నారు.

మందులు ఇప్పిస్తానంటూ..

- పేషెంట్‌ను దోచుకున్న దుండగులు
- చికిత్స పొందుతూ బాధితురాలి మృతి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 13: మందులు ఇప్పిస్తానంటూ నమ్మబలికిన దుండగులు బంగారం ఎత్తుకెళ్లిన ఘటన ఎంజీఎం దవాఖానలో ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలి కోడలు ఫిర్యాదు మేరకు శనివారం మట్టెవాడ సీఐ తుమ్మ గోపి వివరాలు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా కొత్త గూడెం మండలం గోవిందపురం గ్రామానికి చెందిన బోయిని సమ్మక్క అనారోగ్యం తో ఫిబ్రవరి 24న ఎంజీఎం దవాఖానలో చేరింది. 25న గుర్తు తెలియని మహిళ బుర్ఖా వేసుకుని వచ్చి, ఉచితంగా మందులు ఇప్పిస్తానంటూ నమ్మించి సమ్మక్కనుగోపాలస్వామి గుడి వద్దకు తీసుకెళ్లి అక్కడే మకాం వేసి ఉన్న మరో వ్యక్తి సహాయంతో బెదిరించింది. ఆమె వద్ద ఉన్న కమ్మలు, పుస్తెలు తాడు, రూ.వెయ్యి నగదు తీసుకెళ్లింది. దీంతో సమ్మక్క ఏడ్చుకుంటూ ఎంజీఎంకు వచ్చింది. ఈ క్రమంలో ఆమె చికిత్స పొందుతూ మార్చి 18న చనిపోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

అరూరి గెలిస్తే భూకబ్జాలే.. : ఎమ్మెల్యే రేవూరి

సమావేశంలో మాట్లాడుతున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి

న్యూశాయంపేట, ఏప్రిల్ 13 : వరంగల్ ఎంపీగా అరూరి రమేశ్ గెలిస్తే అన్ని నియోజకవర్గాల్లో భూములను కబ్జా చేస్తాడని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటరీ ఇన్‌చార్జి రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శించారు. శనివారం హంటర్‌రోడ్‌లోని డీకన్వెన్షన్ హాల్‌లో వరంగల్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అరూరి రమేశ్ దుర్మార్గుడని, కుల రాజకీయాలు చేస్తున్నాడని, వర్ధన్నపేటలో అభివృద్ధి కంటే ఎక్కువ ఆస్తులు సంపాదించుకున్నాడని మండిపడ్డాడు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదని, మహిళలపై దాడులు జరుగుతున్నా ప్రధాని మోదీ స్పందించలేదన్నారు. తాను గుంటూరు వాసిని కాదని, పక్కా లోకల్ అని, తన వ్యక్తిగతం గురించి మాట్లాడుతున్న అరూరి రమేశ్‌కు వైద్యం చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అన్నారు.

గంజాయి రవాణాదారుడి అరెస్టు

గంజాయి, నగదు, బైక్, సెల్‌ఫోన్ స్వాధీనం

కాజీపేట, ఏప్రిల్ 13 : గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి, గంజాయి, నగదు, సెల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట ఎస్సై లవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పర్వతగిరి ప్రాంతం నుంచి ఓ వ్యక్తి గంజాయిని ఉర్సు గుట్ట మీదుగా కాజీపేటకు తీసుకువస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం వచ్చింది. దీంతో కడిపికొండ ఆర్వోబీ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ బైక్‌ను ఆపి తనిఖీ చేయగా, డిక్కీలో ఎండు గంజాయి బయట పడింది. నిందితుడు కాజీపేట పట్టణం కృష్ణాన గర్‌కు చెందిన భాషబోయిన భరత్‌ను విచారించగా, తాను ఎంకాం పూర్తి చేసి ప్రస్తుతం ఖాళీగా ఉంటూ గంజాయికి అలవాటు పడ్డానని, అప్పడప్పుడు కాజీపేట రైల్వే స్టేషన్ ప్రాంతంలో గంజాయి కొనుగోలు చేసి విని యోగించేవాడినని చెప్పాడన్నారు. ఇటీవల పర్వతగిరిలోని పంథిని సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు గంజాయిని అమ్ముతున్నారని తెలిసిందని, రూ.25 వేల విలువైన కిలో గంజాయిని గుర్తు తెలియని వ్యక్తి నుంచి కొనుగోలు చేసి, కాజీపేటకు తీసుకువస్తున్నట్లు చెప్పాడని తెలిపారు. నిందితుడు భరత్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని వివరించారు.

మిస్టరీని ఛేదించిన పోలీసులు

48 గంటల్లోనే సొమ్ము రికవరీ.. పాస్టర్ అరెస్టు

నెక్కొండ, ఏప్రిల్ 13: మండలంలోని అప్పల్‌రావుపేటలో ఓ ఇంట్లో జరిగిన చోరీ మిస్టరీని పోలీసులు 48 గంటల్లోనే ఛేదించి సొమ్మును రికవరీ చేశారు. పోలీస్‌స్టేషన్‌లో శనివారం సీఐ చంద్రమోహన్ ఎస్సై మహేందర్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. అలంకానిపేటకు చెందిన దంతాల రవి అప్పల్‌రావుపేటలోని బాప్టిస్టు చర్చిలో 18 ఏళ్లుగా పాస్టర్‌గా పని చేస్తున్నాడు. అతడికి వీరభద్రయ్య కుటుంబంతో సాన్నిహిత్యం ఉండడంతో అతడి ఇంటికి వచ్చి వెళ్తుండేవాడు. ఇంటి తాళం చెవులు భద్రపరిచే ప్రదేశం కూడా రవికి తెలుసు. ఈ నెల 11న వీరభద్రయ్య కుటుంబం ఉపాధి పనులకు వెళ్లింది. ఈ క్రమంలో రవి వచ్చి తాళం తీసి ఇంట్లోని బంగారు ఆభరణాలపాటు రూ.60,200 నగదును తీసుకొని మళ్లీ తాళం వేసి ఉడాయించాడు. వారు పనులు ముగించుకొని సాయంత్రం ఇంటికి వచ్చారు. అనుమానంతో ఇంటిని పరిశీలించగా ఆభరణాలు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రత్యేక టీం నిందితుడిని పట్టుకోవడంతోపాటు సొమ్మును రికవరీ చేసినట్లు సీఐ వెల్లడించారు. దీంతో కానిస్టేబుళ్లు శ్యామ్ సుందర్, రమేశ్, రాకేశ్, వెంకటేశ్వర్లు, సల్మాన్‌పాషాను నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం : ఎన్పీడీసీఎల్ సీఎండీ


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వరుణ్‌రెడ్డి

వరంగల్ చౌరస్తా, ఏప్రిల్ 13: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు దేహ దారుఢ్యం పెంపొందుతుందని టీఎస్ ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి అన్నారు. కాళోజీ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని మెడికల్ కళాశాలల విద్యార్థులకు శనివారం కాకతీయ మెడికల్ కళాశాల క్రీడా మైదానంలో యూనివర్సిటీ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై పోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఈ పోటీల్లో యూనివర్సిటీ పరిధిలోని 60 మెడికల్, డెంటల్, ఆయుష్ కళాశాలలకు చెందిన సుమారు 1800 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ రామ్‌కుమార్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాలు

- అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు ఫోన్ చేయాలి
- వరంగల్ డివిజన్ ఫైర్ ఆఫీసర్ భగవాన్‌రెడ్డి

పోచమ్మమైదాన్, ఏప్రిల్ 13: వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నుంచి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వరంగల్ డివిజన్ ఫైర్ ఆఫీసర్ మామిడి భగవాన్‌రెడ్డి తెలిపారు. వరంగల్ మట్టెవాడలోని అగ్నిమాపక కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన అగ్ని ప్రమాదాలు, నివారణ చర్యలపై వివరించారు. వేసవిలో ప్రజలు అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల వరంగల్‌లో పలుచోట్ల పెద్ద ఎత్తున అగ్ని ప్రమాదాలు జరిగాయని, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నివారణ చర్యలు చేపట్టారన్నారు. ఇంటి పరిసరాలు, పాఠశాలలు, హాస్పిటళ్లు, షాపింగ్ మాల్స్, గోదాములు, గిడ్డంగులు, తాత్కాలిక, నిర్మాణ పందిర్లు, కర్మాగారాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే 101 నంబర్‌తోపాటు సమీప అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేస్తే సత్వర సేవలు అందిస్తామన్నారు. ఉమ్మడి వరంగల్‌లో 12 అగ్నిమాపక కేంద్రాలు పని చేస్తున్నాయని, ఇటీవల 55 మంది ఫైర్‌మెన్లను నియమించినట్లు చెప్పారు. మరో 25 మంది డ్రైవర్లకు ఆర్డర్లు రావాల్సి ఉందన్నారు. సమావేశంలో ఏడీఎఫ్‌వో కె.జయపాల్‌రెడ్డి, వరంగల్ ఇన్‌చార్జి ఎస్ఎఫ్‌వో బి.రవీందర్, హనుమకొండ ఎస్ఎఫ్‌వో నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరించిన వరంగల్ కలెక్టర్

ఖిలావరంగల్ : అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఆదివారం నుంచి ఈ నెల 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు జరుగుతాయన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి భగవాన్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి

నర్సంపేట బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఇటుకాలపల్లిలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

నల్లబెల్లి/ఖానాపురం/నర్సంపేట రూరల్, ఏప్రిల్ 13: కేసీఆర్ సర్కారు గతంలో మంజూరు చేసిన రోడ్ల పనులను వెంటనే పూర్తి చేయాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పలు చోట్ల నిరసన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించారు. నల్లబెల్లిలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి, ఖానాపురంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వం మంజూ చేసిన ఒక్క బీటీ రోడ్డు రద్దయినా కాంగ్రెస్ పార్టీని ప్రజల్లో ఎండగడుతామన్నారు. గ్రామాల్లో రవాణా సౌకర్యం మెరుగుపర్చేందుకు అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రూ.కోట్లు మంజూరు చేయించారన్నారు. అయితే, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పనులు చేపట్టవద్దంటూ సంబంధిత అధికారులను హెచ్చరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా నియోజకవర్గంలో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదన్నారు. ఒకప్పుడు పాకాల ప్రాజెక్టు బూటకమన్న కాంగ్రెస్ నాయకులు ఈ వేసవిలో రామప్ప నుంచి 1.8 టీఎంసీల నీటిని ఎలా తెప్పించారని ప్రశ్నించారు. వెంటనే నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే, బీటీరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు ఆధ్వర్యంలో నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లిలో నిరసన తెలిపారు.

పైపులైన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

పనులను పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్, ఏప్రిల్ 13 : గ్రేటర్‌లో చేపట్టిన పైపులైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే ఆదేశించారు. శనివారం న్యూశాయంపేట, బాలసముద్రం, కరీంనగర్ మెయిన్ రోడ్డు, గోపాల్‌పూర్ జంక్షన్ ప్రాంతాల్లో జరుగుతున్న పైపులైన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజుల్లో పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఇంటర్ కనెక్షన్ పనుల్లో వేగం పెంచాలన్నారు. కార్యక్రమంలో డీఈలు సంతోష్‌బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

పోలీస్‌స్టేషన్ పరిశీలిస్తున్న సీపీ

నర్సంపేట, ఏప్రిల్ 13: నర్సంపేట పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని గదులు, పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు అధికారుల వివరాలు, పెండింగ్ కేసులను తెలుసుకున్నారు. ఆయన వెంట ఏసీపీ కిరణ్‌కుమార్, ఇన్స్పెక్టర్ రాజగోపాల్ ఉన్నారు.

మార్కెట్‌లోకి కియా సోనెట్ న్యూ మోడల్

కారును విడుదల చేస్తున్న ఎమ్మెల్యే నాయిని

వరంగల్, ఏప్రిల్ 13 : దేశంలోనే ప్రీమియం కార్ల తయారీలో మంచి పేరున్న కియా మోటర్స్ మార్కెట్‌లోకి న్యూ మోడల్ కారును విడుదల చేసింది. శనివారం ములుగురోడ్‌లోని కియా షోరూంలో సోనెట్ కొత్త మోడల్‌ను ఎమ్మెల్యే నాయి ని రాజేందర్‌రెడ్డి విడుదల చేశారు. వరంగల్ కియా షోరూం లో అమ్మకాలతో పాటు సర్వీస్ అందుబాటులో ఉన్నదని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

లైబ్రరీ సైన్స్‌తో ఉపాధి : కేయూ వీసీ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 13 : లైబ్రరీ సైన్స్ కోర్స్‌తో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని కేయూ వీసీ తాటికొండ రమేశ్ అన్నారు. విశ్వవిద్యాలయ దూర విద్యా సంచాలకుడు రామచంద్రం అధ్యక్షతన నిర్వహించిన 2023-24 నూతన బ్యాచ్ కాంటాక్ట్, కౌన్సెలింగ్ తరగతుల ప్రారంభ సమావేశంలో వీసీ ప్రసంగించారు. బీఎల్ ఐఎస్సీ 1989 నుంచి నిరాటంకంగా కొనసాగుతోందన్నారు. విభాగాధిపతి రాధికారాణి మాట్లాడుతూ కేయూ నుంచి లైబ్రరీ సైన్సు డిగ్రీ పొందిన విద్యార్థులు జాతీయస్థాయి పరీక్షల్లో రాణిస్తున్నారన్నారు. వాసుదేవరెడ్డి, అంజయ్య కృష్ణమాచార్య, రవి, జగదీశ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఎన్నిక

ఒంటిమామిడిపల్లి గ్రామ కమిటీ బాధ్యులు

ఐనవోలు, ఏప్రిల్ 13: ఒంటిమామిడిపల్లి, ఉడుతగూడెం, లింగమోరిగూడెం, రాంనగర్‌కు బీఆర్ఎస్ గ్రామ కమిటీలను శనివారం ఎన్నుకున్నట్లు మండల ఇన్‌చార్జి, వర్ధన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఒంటిమామిడిపల్లి అధ్యక్షుడిగా మామిండ్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా మజ్జిగ రాములు, యూత్ అధ్యక్షుడిగా గూడ సునీల్, ఉడుతగూడెం అధ్యక్షుడిగా తోట రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా తోట నరేశ్, యూత్ అధ్యక్షుడిగా తాటికాయల శ్రీను, లింగమోరిగూడెం అధ్యక్షుడిగా ఎస్కే జిందా, ప్ర